విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ఎన్‌సీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన జమీల్ అహ్మద్ బేగ్

విశాలాంధ్ర-గుంటూరు : నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, పార్లమెంటు సభ్యులు సుప్రియ సూలేను నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వింగ్ నేషనల్ వైస్ ఛైర్మన్ జమీల్ అహ్మద్ బేగ్ శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాలలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి వివరించారు. అలాగే ప్రభుత్వాలు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలు, ప్రజల్లో ఉన్న ప్రభుత్వాల వ్యతిరేకతను తెలియజెప్పారు. ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కార దిశగా తాను చేస్తున్న కృషిని ఆమెకు వివరించారు. తనను మరోసారి మైనార్టీ వింగ్ నేషనల్ వైస్ ఛైర్మన్‌గా నియమించినందుకు సుప్రియా సూలేకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీకి విధేయుడనై, అధిష్ఠానం తీసుకుంటున్న నిర్ణయాల మేరకు పార్టీ విస్తరణకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

కడిగిన ముత్యంలా చంద్రబాబు విడుదలవుతారు

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు కడిగిన ముత్యంలా విడుదల అవుతారని, మేము సైతం చంద్రబాబుకు అండగా ఉంటామని కోరుతూ తెలుగుదేశం పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు 500 ఉత్తరాలు రాశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం తమ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు, ఢిల్లీ రామారావు, దర్శి హరికృష్ణ, జి.నాగేశ్వరరావు, జానీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు సాహిత్యానికి వెలుగుజాడ 'గురజాడ'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తెలుగు వారి వెలుగుజాడ మన గురజాడ అప్పారావు అని సాహితీవేత్త ముప్పాళ్ళ వీఎస్ ప్రసాదరావు అన్నారు. నవ్య కవిత్వానికి వేగు చుక్కలా నిలిచి మూఢ నమ్మకాలను ఎదిరించి సత్యం బోధించి శాస్త్ర జ్ఞానాన్ని సమూలంగా అభ్యసించాలని చాటిన క్రాంతిదర్శి గురజాడ అప్పారావు అని కీర్తించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నవయుగ కవిచక్రవర్తి గురజాడ జయంతి శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ గురజాడ తన రచనల ద్వారా తెలుగు నాట సాంఘిక పరివర్తనకు కృషి చేసిన మహాకవి గురజాడ అని అన్నారు. విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్, విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి సమాజంలోని అకృత్యాలుపై వ్యంగ్య శైలిలో దునుమాడుతూ రాసిన కన్యాశుల్కం నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పింగళి భాగ్యలక్ష్మి, కొండా శివరామిరెడ్డి, మొగిలి, సింగరయ్య, ఘనశ్యామాచార్యులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళకు షాదీ తోఫా

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సమాజంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఆపదలో ఉన్న వారికి సాయం చేయా లని ఉద్దేశంతో ఏకే ఫౌండేషన్ స్థాపించారని ఫౌండేషన్ చైర్మన్ ఆశ తెలిపారు. ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ముస్లిం మహిళకు షాదీ తోఫా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆశ మాట్లాడుతూ స్థానిక పాత గుంటూరు లోని పటాన్ ఆయేషా పటాన్ మహమ్మద్ ఖాన్ కుమార్తె పటాన్ రుక్య పెళ్లికి వస్తు, నగదు రూపంలో రూ.15వేలు ఆర్థిక సహాయం చేశామని తెలిపారు. ఇప్పటివరకు అనేక రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించామని, పేద పిల్లలకు విద్య, వైద్యం అలాగే పెళ్ళికానుకలకు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. కార్యక్రమంలో పీకే ఫౌండేషన్ వైస్ చైర్మన్ నాగేంద్ర సింగ్, సభ్యులు కరిముల్లా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా హకీం, ఖాదర్ భాషా

విశాలాంధ్ర-గుంటూరు : ముస్లిం రచయితల సం ఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్థానిక కొబాల్ట్‌పేటలోని సంఘ కార్యాలయంలో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు, కవి కరిముల్లా పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. రాష్ట్ర నూతన అధ్యక్షులుగా అబ్దుల్ హకీం, ప్రధాన కార్యదర్శిగా గుల్బామ్ ఖాదర్ భాష, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ సమద్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ రఫీ, కోశాధికారిగా బషీర్ గర్తపురి, కార్యదర్శులుగా ఎస్ఎం సుభాని, ఫరూఖ్ ఖాన్, షేక్ మహమ్మద్ రఫీ, మహిళా కార్యదర్శులుగా షేక్ బషీరున్నీసా బేగం, ఖుర్షీద్ బేగం, మీడియా కార్యదర్శిగా షేక్ మహబూబ్ సుభాని ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన అధ్యక్షులు అబ్దుల్ హకీమ్ మాట్లాడుతూ మత సామరస్యం, సామాజిక, సాహిత్య చైతన్యం, తెలుగు భాషాభివృద్ధి వంటి లక్ష్యాలతో... భారత రాజ్యాంగ విలువలకు కట్టుబడి తమ రచయితల సంఘం పనిచేస్తుందని తెలియజేశారు.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలయజేయునది ఏమనగా ది.25-9-2023 సోమవారం మ॥ 3 గం॥లకు మంగళగిరి బ్రాంచి నందు 87.00 గ్రాములు కుదవ పెట్టిన పాత బంగారు నగలు మా మంగళగిరి బ్రాంచ్ ఆఫీస్ నందు వేలం వేయబడుచున్నవి. వేలం వేయబడుచున్న నగలు వినియోగదారుల సమయం దాటిపోయినందున, వారందరికి మా వేలం పాట ప్రకటనలు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపడం జరిగినది. వేలం పాటలో పాల్గొనే వ్యక్తి తమ అడ్రస్ ప్రూఫ్ & ఐ.డి.ప్రూఫ్ వెంటతీసుకుని రావలెను. సెక్యూరిటి డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. నిబంధనల కొరకు దయచేసి మా ఆఫీసు నందు సంప్రదించగలరు.

అరుణా ఫైనాన్స్ లిమిటెడ్
డోర్ నెం. 07-547, గుంటూరు రోడ్డు, మంగళగిరి-522503, గుంటూరు జిల్లా.
సెల్: 88851 22355

బహిరంగ ప్రకటన

మాక్లయింట్ అయిన గుంటూరుసిటీ, రాజీవ్ గాంధీ నగర్, డోర్.నెం.7-6-856/25 కాపురస్తులు లేటు సిలివేరు పాపారావు గారి భార్య సామ్రాజ్యం గారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు భర్తగారైన సిలివేరు పాపారావు, S/o.రామలింగయ్య గారి పేరిటికి ది.20-05-1977న వి.ద.నెం.2422/1977 యస్.ఆర్.ఓ. గుంటూరుగా రిజిష్టర్ కాబడిన దస్తావేజు రీత్యా మాక్లయింటు భర్త గారికి సంక్రమించిన గుంటూరు డి॥ & సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరిన రాజీవ్ గాంధీనగర్ ఏరియా తాలూకు డి.నెం.384 చ.గ.125.8 1/2లు స్థలము అందలి ఆర్.సి.సి.దాబాను సర్వ హక్కులతో అనుభవించుచూ మరణించియున్నారు. అట్టి ఆస్తికి చెందిన ఒరిజినల్ విక్రయ ద.నెం.2422/1977 మరియు దాని లింకు ఒరిజి నల్ ద.నెం.127/1972(కొలకలూరి వెంకటేశ్వర్లు గారి కుమారుడు నాగభూషణం గారి పేరుతో)లు ఒక కవరులో పెట్టుకొని ది.19-09-2023న పోటోస్టాట్ నిమిత్తం మా క్లయింటు ఇన్నర్ రింగు రోడ్డు నుండి ఆర్.టి.ఓ. ఆఫీసు రోడ్డువైపు మా క్లయింటు తన కుమారుడు బైక్ పై వెళుచుండగా పోయినవి. ఆ చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ దస్తా వేజులుగల కవరు ఎవరికైనా దొరికినయెడల మాకుగాని,మాక్లయింటుకుగాని అందజేసినవారికి తగిన బహుమతి ఇవ్వబడును.అట్లుగాక సదరు దస్తా వేజులు ఉపయోగించి ఏవిధమైన అన్యాక్రాంతములు జరిపినయెడల మాక్లయింటు తీసుకొను చట్ట పరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయడమైనది.

K.V. RAGHU, N. KOTESWARA RAO,
Advocates,Guntur. Cell:9110340378

మున్సిపల్ కార్మికులకిచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-గుంటూరు : ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందెల రవికుమార్, కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. హామీలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన దశల వారీ ఆందోళన కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గుంటూరు నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ కాంట్రాక్ట్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని అసెంబ్లీ సాక్షిగా హామీ ఇచ్చి అధికారం చేపట్టారని... తిరిగి ఎన్నికలు వస్తున్నా నేటికి ఆ హామీ నెంవేరలేదన్నారు. హామీ నెరవేర్చకపోగా ఔట్‌సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి కాంట్రాక్టు కార్మికులను ఆ కార్పొరేషన్‌లో చేర్చారని, దీంతో మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించబడి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గుంటూరు నగర జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా నేపథ్యంలో విధులు నిర్వహించిన 500 మంది కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు హెల్త్‌కార్డు మంజూరుకు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని కోరారు. కార్మికులు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వారిపై పని ఒత్తిడిని పెంచడం సమంజసం కాదన్నారు. అటెండెన్స్‌ను కూడా పాత పద్ధతిలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేలా... కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసేలా ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 27న జరిగే యూనియన్ రాష్ట్ర సమితి సమావేశంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హనుమంతరావు, యూనియన్ గౌరవ సలహాదారు చినబోతుల వెంకట్రావు, ఉపాధ్యక్షులు బి.సద్గుణరావు, కోశాధికారి కోటి వీరాంజనేయులు, చల్లా మరియదాసు, మరికిపూడి భాస్కర్, జమ్మి ఏసుదాస్, శివయ్య, వాసు, కళావతి, సూర్యకుమారి, మరియమ్మ, బుజ్జి, సామ్రాజ్యం, బండారి ఏడుకొండలు, మేకల కొండయ్య, కమలమ్మ, బాలకృష్ణ, కిరణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకనుగుణంగా నిర్మాణం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగరంలో బహుళ అంతస్తు నిర్మాణాలు ర్యాంప్‌లు రోడ్ మీదకు రాకుండా, సెట్ బ్యాక్‌లో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం చేయాలని, నిబందనలు పాటించని వాటికి ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ జారీ చేయబోమని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. శుక్రవారం కమిషనర్ ఎస్.వి.ఎన్.కాలని, వికాస్ నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఆక్యుపెన్సి సర్టిఫికెట్ కి దరఖాస్తు చేసుకున్నభవనాలను పరిశీలించి తదుపరి అనుమతులపై పట్టణ ప్రణాళిక అధికారులకు తగు ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబందనల మేరకు మాత్రమె నగరంలో బహుళ అంతస్తు భవనాలు నిర్మాణాలు జరగాలని, నిబందనలు ఉల్లంఘన చేస్తే తగిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. పర్యటనలో సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ సిటి ప్లానర్ అజయ్ కుమార్, టిపిఎస్ హృదయరాజు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖాళీస్థలంలో ప్రకటన బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర, తెనాలి : ఖాళీ స్థలాల యజమానులు తమ స్థలాలలో చెట్లు కొట్టించి, మెరకులు తోలించుకొని, నీరు నిల్వలేకుండా చేయాలని మున్సిపల్ కమిషనర్ యం.జశ్వంతరావు కోరారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో శుక్రవారం పట్టణంలోని 14వ వార్డులో స్మశానం రోడ్డులో ఖాళీస్థలంలో ప్రకటన బోర్డులు ఏర్పాటు చేశామని అన్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు వర్షాకాలం కావడం వలన దోమలు వృద్ధి చెందే కాలమైనందున ప్రజలు తమ పరిసరాలలో నీరు నిల్వ ఉంచకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. నగర దీపికలు దోమల నివారణ కొరకు ఆయిల్ బాల్స్ వేసి యాంటీ లార్వాల్ ఆయిల్స్ స్ప్రే చేశారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కె.హెచ్.నిర్మల, ఎ.రామచంద్రరావు, డి.శ్రీనివాసరావు, యం.పి.హెచ్.ఇ.ఓ. ఎ.చంద్రమౌళి, ప్రియదర్శిని, అనుపమ, ప్రవీణ్‌కుమార్, సంధ్య, చంద్రశేఖర్, నగరదీపికలు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో మధుబాబుకు ద్వితీయ స్థానం

విశాలాంధ్ర-మంగళగిరి: గుంటూరు జిల్లా మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలో గల నవులూరుకు చెందిన మెడకాయల మధుబాబు జిల్లా, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడలలో కొన్నాళ్లుగా వరుస విజయాలు సాధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగుతున్న 36వ ఇంటర్ డిస్ట్రిక్ స్టేట్ లెవెల్ అథ్లెటిక్ మీట్ హాడిల్స్‌లో మధుబాబు పాల్గొనడం జరిగింది. వర్సిటీ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం జరిగిన అండర్ 18 పురుషుల విభాగంలో 400మీ హాడిల్స్‌లో మధుబాబు ద్వితీయ స్థానం కైవసం చేసుకోవడం జరిగింది. అథ్లెటిక్స్‌లో వరుస విజయాలు సాధిస్తున్న మధుబాబుకి విజేత స్పోర్ట్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, పి వి ఎస్ బి సత్యనారాయణ, ఐ వెంకట్రావులు అభినందనలు తెలిపారు. అలాగే విజయానికి కారణమైన కోచ్ కృష్ణ మోహన్‌కు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. మంగళగిరికి చెందిన పలువురు మాజీ క్రీడాకారులు, మంగళగిరికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు, మధుబాబు స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

తూర్పులో రూ.22 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ ఫలాల తీరును చూసి ఇతర రాష్ట్రాలు హర్షిస్తున్నాయని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి నూరి ఫాతిమా అన్నారు. తూర్పు నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 4వ వార్డులోని జాకీర్ హుస్సేన్ నగర్ 2,3,4 లైన్లలో రూ.22 లక్షల వ్యయంతో సీసీ రోడ్లకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో ప్రతిపక్ష పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనుకడుగు వేసే ప్రశస్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో 4 వార్డు కార్పొరేటర్ మహమూద్, కానూరి నాగేశ్వరి, సుబ్బులు, ఆమాన్ బాష్, ఇబ్రహీం, సైదా, తదితరులు ఉన్నారు.

క్షేత్రస్థాయిలో బలోపేతం దిశగా బీసీవై పార్టీ కసరత్తు

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం దిశగా భారత చైతన్య యువజన(బీసీవై) పార్టీ అడుగులు వేస్తోందని పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. పార్టీ జిల్లా స్థాయి కమిటీలతో సమీక్షా సమావేశాన్ని మంగళగిరి హ్యాపీ రిసార్ట్స్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టేందుకు నేతలకు రామచంద్ర యాదవ్ దిశానిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయడానికి ఎలాంటి ప్రణాళికలు అమలు చేయాలనేది వివరించారు. కోటి సభ్యత్వాల లక్ష్యంగా నేతలు కృషి చేయాలని చెప్పారు.

90 రోజుల కార్యచరణ సిద్ధం: అంతే కాకుండా రాబోయే 90 రోజులలో చేపట్టాల్సిన సభ్యత్వ నమోదు, క్షేత్ర స్థాయిలో నేతలు చేపట్టాల్సిన పోరాట అంశాలపై చర్చించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై వివిధ రూపాల్లో పోరాటాలు చేయడంతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకోవాలని చెప్పారు. పార్టీ మేనిఫెస్టో అంశాలను గడపగడపకు వివరించాలని సూచించారు. ఆ దిశగా నేతలు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ముఖ్య నేతలు, జిల్లా నేతలు, నియోజకవర్గ స్థాయి నేతలు పాల్గొన్నారు.

'కళ్ళం'లో సంకల్ప్-2023 వేడుకలు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు శివారులో నెలకొన్న కళ్ళం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నందు జాతీయస్థాయి విద్యార్థుల టెక్నికల్ అండ్ మేనేజ్మెంట్ సదస్సు (సంకల్ప్-2023) వేడుకలు ఘనంగా ప్రారంభించామని కళాశాల డైరెక్టర్ డా.ఎం.ఉమాశంకరరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ విద్యార్థులు 2500 మందికి పైగా పాల్గొని వివిధ విభాగాలలో పేపర్ ప్రజంటేషన్, టెక్నికల్ క్విజ్, హేకథాన్ (కోడింగ్ టెస్ట్) ట్రెజరర్ హంట్, మార్కెట్ మేకర్స్, బిజినెస్ క్విజ్ మొదలైన పోటీలలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఏపీఐటీఏ సీఈవో ప్రొఫెసర్ డి.వి.రామకోటిరెడ్డి విచ్చేసి ప్రస్తుత సాంకేతిక పురోగతిలో ఒక్క ఐటీ రంగంలోనే కాకుండా వివిధ పారిశ్రామిక వస్తు ఉత్పత్తి, గిడ్డంగి, ఫుడ్ ప్రాసెసింగ్ మొదలైన విభాగాలలో ఐటీ ఆధారిత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవడానికి విద్యార్థులు వివిధ సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలియజేశారు. టెక్నికల్, మేనేజ్మెంట్ పోటీలతో పాటు క్రీడా విభాగాలలో చెస్, క్రికెట్, వాలీబాల్, త్రోబాల్ మొదలైన ఇండోర్ అండ్ అవుట్ డోర్ గేమ్స్ నిర్వహిస్తున్నారని సంకల్ప్ నిర్వాహకులు తెలియజేశారు. సభలో కళాశాల ఛైర్మన్ కళ్ళం మోహనరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పి.వెంకటేశ్వరరెడ్డి, ప్రిన్సిపల్ డా.బి.యస్.బి. రెడ్డి, సదస్సు కన్వీనర్ డా.జె.వి.కె.రత్నం, కళాశాల డీన్-ఉపాధికల్పన విభాగం డా.పి.ఎల్.మాధవరావు, ఏవో కళ్ళం నవ్య, వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-మేడికొండూరు : ఆర్థిక అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యమని ల్యాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిపురం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మధుసూదన్ రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్లను ఎలా వినియోగించుకోవాలో, పొదుపు ఆవశ్యకతను క్షుణ్ణంగా వివరించారు. డైరెక్టర్ సాల్మన్ పాల్ మాట్లాడుతూ ఏ కుటుంబంలో అయితే ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉంటారో ఆ కుటుంబాలు అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తాయని సూచించారు. బ్యాంకు ద్వారా రుణాలు ఏ విధంగా పొందవచ్చు, సైబర్ నేరాలు జరగకుండా బ్యాంకులో ఉన్న ఖాతా విషయంలో ఎటువంటి జాగ్రత్తలు పాటించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ల్యాంప్ సంస్థ కోఆర్డినేటర్ కొండపల్లి వెంకటేశ్వరరావు, షేక్ బాజీ, మంగయ్య, విప్పర్ల భాస్కర్, పిల్లి రాజు, గ్రామ సచివాలయ సిబ్బంది, ద్వాక్రా యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ మృతి బాధాకరం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: రోడ్ ప్రమాదంలో అకస్మికంగా దుర్మరణం చెందిన హెడ్ కానిస్టేబుల్ అనిల్‌కుమార్ మరణం ఎంతో బాధాకరమని తాడికొండ మాజీ ఎమ్మెల్యే గుంటూరు జిల్లా టీడీపి అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ దిగ్భ్రాంతి చెందారు. ఫిరంగిపురం గ్రామంలో మంచి పేరు ప్రతిష్టలు పొంది ఎంతోమందిని స్నేహితులను సంపాదించుకొని అందరిని పలకరిస్తూ ఆత్మీయ అభిమానాలు పొందిన అనిల్‌కుమార్ మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనిల్‌కుమార్ మృతి గ్రామానికి తీరని లోటని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా గ్రామంలో యువకులు పెద్ద సంఖ్యలో అనిల్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించి. ఊరేగింపు నిర్వహించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. సత్తెనపల్లి డియస్పి ఆదినారాయణ, పెదకూరపాడు సి.ఐ.వీరాస్వామి, నర్సరావుపేట 2టౌన్ సి.ఐ వీరేంద్ర, ముప్పాళ్ళ యస్.ఐ కిషోర్‌బాబు, ఎ.యస్.ఐ. హిమామ్, ఫిరంగిపురం ఎ.యస్.ఐ.లు మోహన్‌రావు, శ్రీనివాసరావు, రైటర్ దేవదాసు, కానిస్టేబుల్స్ అనిల్‌కుమార్‌లు పాల్గొని అనిల్‌కుమార్ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కదం తొక్కిన ఐజేఎం టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెదకాకాని : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఐజేఎం టీడీపీ నాయకులు శుక్రవారం ఎన్‌హెచ్16 సర్వీసు రోడ్డుపై నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐజేఎం టీడీపీ నాయకులు సురేంద్ర బాబు, ధర్మేంద్ర, శ్రీరామమూర్తి, రాజేంద్ర, ప్రసాద్, గంగాధరరావు, సరోజ, ఉమా, ఊషశ్రీ, నంబూరు గ్రామ పార్టీ అధ్యక్షులు మాకిరెడ్డి జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ గో డౌన్ తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్షేత్ర స్థాయి తనిఖీలలో భాగంగా జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి శుక్రవారం గుంటూరు పౌర సరఫరాల సంస్థకి సంబంధించిన ఎల్‌పీజీ గ్యాస్ గోడౌన్, పెట్రోల్ బంక్ తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో, గ్యాస్ గోడౌన్‌లో ఉండవలసిన సిలిండర్లు, వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ యొక్క కొలతలని పరిశీలించడం జరిగినది.

వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు 'వరగాని' మృతి

విశాలాంధ్ర-తుళ్ళూరు : నెక్కల్లు గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘ ఏరియా నాయకులు వరగాని వీరయ్య(72) శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. 30 యేళ్లుగా ఏరియాలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులుగా పని చేశారు. విషయం తెలుసుకున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ వీరయ్య కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతునికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. అనంతరం అంత్యక్రియలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకర్ రావు, ఏరియా కౌన్సిల్ సభ్యులు రేపూడి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ రాజధాని ప్రాంత కార్యదర్శి జీవీ రాజు, ఏరియా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కంభంపాటి దేవుని దయ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎర్రబాలెం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర-మంగళగిరి : ఎర్రబాలెం డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కేంద్ర నాణ్యతా ప్రమాణాల హామీ బృందం శుక్ర వారం సందర్శిం చింది. మొదటిగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు చెందిన స్టాల్స్‌ను సందర్శించారు. సమావేశం నిర్వహించి ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన సమాచారం మొత్తం తెలుసుకున్నారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న 12 రకాల సేవ విభాగాలను విడివిడిగా కేంద్ర బృందం రెండు టీములుగా విడిపోయి క్షుణ్ణంగా రికార్డులు, సేవలు పరిశీలించారు. తదుపరి వైద్యాధికారులను, హెల్త్ సెక్రెటరీలను, ఆశలను విడివిడిగా ప్రశ్నలు వేసి వారు అందించిన సేవలను ప్రాథమిక దశలో లబ్దిదారులకు ఎలా చేరుతుందనే విషయం ప్రయోగా త్మకంగా చూయించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ షేక్ మొహియుద్దీన్, గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణ బాబు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రత్నం మన్మోహన్, స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఎర్రబాలెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఆరోగ్య విస్తరణ అధికారి మనోహర్, సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, స్టేట్ కన్సల్టెంట్ వాసు, డాక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ మహిళలకు ప్రత్యేక వాటా ఇవ్వాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మహిళా రిజర్వేషన్ బిల్లులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ప్రత్యేక వాటా కల్పించాలని భీమ్ భారత్ అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అరండల్‌పేటలోని భీమ్ భారత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలను మభ్య పెట్టేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును తెరపైకి తెచ్చిందని విమర్శించారు. 1996లో ప్రవేశపెట్టిన బిల్లునే అందులో ఉన్న లోపాన్ని సవరించకుండానే పాత బిల్లును యధాతథంగా కేంద్రంలోని బీజేపీ లోక్‌సభలో ప్రవేశపెట్టిందన్నారు. ఈ బిల్లు ద్వారా ధనికవర్గ పెత్తందారుల ఆధిపత్య ధోరణితో ఉన్న మహిళలకు మాత్రమే స్థానం దక్కే అవకాశం ఉందని, దీంతో సామాజిక న్యాయం ఎడారైపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు బోరుగడ్డ రాజు, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఎర్రగుంట్ల సుజాతరావు, పసుమర్తి రమేష్, షేక్.బాజీ, పద్మ తదితరులు ఉన్నారు.

అల్జీమర్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జ్ఞాపకాలను పూర్తిగా తుడిచిపెట్టి మానవ జీవితాన్ని తీవ్ర ఇక్కట్లమయం చేసే అల్జీమర్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సురేష్‌కుమార్ హెచ్చరించారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మతి మరుపు సమస్య'పై అవగాహన సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ తీవ్ర మతిమరుపుకు దారి తీసే అల్జీమర్స్ ప్రపంచ వ్యాప్తంగా అధికమవుతుందని, అరవై ఏళ్లు పైబడిన వారు ఎందరో దీనిబారినపడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వ్యాధి పైబడినవారు కుటుంబ సభ్యుల పేర్లను సైతం మర్చిపోతారని, బయటకు పోయినప్పుడు ఇంటిదారి కూడా మరిచిపోయి తీవ్ర గందరగోళానికి లోనవుతారని తెలిపారు. బీ12 విటమిన్లు, ఫోలిక్ యాసిడ్ లోపం తీవ్ర మతిమరుపుకు దారి తీస్తోందని, మత్తు పదార్థాలు, ధూమపానం వంటివాటికి దూరంగా ఉండాలని సూచించారు. చిన్నప్పటి నుంచి మెదడుకు పదును పెట్టే చదరంగం, పజిల్స్ పూరించటం తదితర వాటిపై ఆసక్తి పెంచుకోవాలని కోరారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే తగు వైద్యం ద్వారా అల్జీమర్స్ నుంచి బయటపడొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, తిరుపతయ్య, తదితరులు ఉన్నారు.

కేఎల్‌యూలో మెదడుపై పరిశోధనా కేంద్రం..!

విశాలాంధ్ర-తాడేపల్లి : న్యూరాలజిస్టులు 2050 నాటికి మెదడు రుగ్మతలను తగ్గించడంపై మార్గదర్శకాలను అందిస్తారని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ చైర్మన్ కోనేరు సత్యన్నారాయణ అన్నారు. రానున్న కాలంలో మెదడుకు సంబంధించిన వ్యాధులపైన మరింత లోతుగా అధ్యయనం చేయడం కోసం కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. దీని వలన జర్నల్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్ సప్లిమెంట్ న్యూరోడెజెనరేటివ్ వ్యాధుల చికిత్స, నిర్వహణలో నూతన ఆవిష్కరణలు తీసుకురావచ్చునని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మెదడు సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారి సంఖ్య 55 మిలియన్లు కాగా అది కాస్తా 2050 నాటికి 155 మిలియన్లకు చేరుతుందని అంచనా వేయబడిందన్నారు. భవిష్యత్తులో మెదడు అధ్యయనాల కోసం కొత్త మార్గాలను కనుగొనడానికి వినూత్నంగా ఆలోచించాల్సిన సమయం ఇదే అని నొక్కి చెప్పారు. అల్జీమర్స్, పార్కిన్సన్స్(వణుకుడు) వ్యాధులు వంటి న్యూరోడెజెనరేటివ్ వైకల్యం వంటి మెదడు రుగ్మతల భారాన్ని తగ్గించడానికి మన మెదడు జీవశాస్త్రాన్ని మరింతగా అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమన్నారు. కేఎల్‌యూ అమెరికా, జపాన్, యూరప్, ఎయిమ్స్, బెంగళూరులోని నిమ్ హాన్స్, విజయవాడలోని విమ్ హాన్స్, గుంటూరులోని బృంద హాస్పటల్, మణిపాల్ వంటి పలురకాల ఆసుపత్రులలోని వైద్య నిపుణుల సహకారం తీసుకుని కేఎల్‌యూలో పరిశోధనా కేంద్రంలో మెదడుపైన వినూత్న పరిశోధనలకు శ్రీకారం చుడతామని దీమా వ్యక్తం చేశారు.

కమ్యూనిస్టు పార్టీ సాంస్కృతిక రంగ నిర్మాత మద్దుకూరి

విశాలాంధ్ర-తెనాలి : మనిషిలో కళాత్మకతను వెలికి తీసేది సాంస్కృతిక రంగమనే ధ్యేయంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్యమండలి కళాకారుల, రచయితల, సంగీత బృందాలు తదితరాలు ఏర్పాటు చేసిన కామ్రేడ్ మద్దుకూరి చంద్రశేఖర రావు, రక్తకన్నీరు నాగభూషణం, కొడాలి ఆదిశేషయ్య, జంగాల సీతారామయ్యలు చిరస్మరణీయులని వక్తలు నివాళులు అర్పించారు. శుక్రవారం తెనాలి, గాంధీనగర్‌లో ఇస్కఫ్ కార్యలయ ప్రాంగణంలో అభ్యుదయ కళాసమితి, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమర కళాకారుల సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, గుంటూరు జిల్లా అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ వ్యవహరించి మాట్లాడుతూ మనిషిలో కళాత్మకతను వెలికి తీసేది సాంస్కృతిక రంగమనే ధ్యేయం తో నాటి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజానాట్యమండలి కళాకారుల, రచయితల, సంగీత బృందాలు ఏర్పాటు చేసిన మద్దుకూరి చంద్రం ప్రజానాట్యమండలికి జీవితాంతం కృషి చేసిన రక్తకన్నీరు నాగభూషణం, కొడాలి ఆదిశేషయ్య, జంగాల సీతారామయ్యలు చిరస్మరణీయులన్నారు. మద్దుకూరి చంద్రం సాంస్కృతిక రంగలో ప్రాముఖ్యతను గుర్తెరిగి అనుభవం కలిగిన వ్యక్తిగా పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, రచయితగా, జర్నలిస్టుగా ఎందరెందరికో మార్గదర్శకులన్నారు. సాంస్కృతిక బృందాల ఉన్నతికి కృషి చేసిన మహామనీషి చంద్రం అన్నారు. బొల్లిముంత శివరామకృష్ణ, నార్ల చిరంజీవి, ఆత్రేయ, డైరెక్టర్ వి.మధుసూధనరావులు వారికి చంద్రం మార్గదర్శకులని సమావేశాల్లో ప్రస్తావించే వారని చెప్పారు. నాటక, నాటిక కళారూపాలను ప్రోత్సహించడం తనకు తెలిసని కృష్ణ చెప్పారు. అరసం నాయకులు కనపర్తి బెనహర్ రక్తకన్నీరు నాగ భూషణం గురించి మాట్లాడుతూ ఇప్టా ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా జీవితాంతం ప్రజా సమ స్యలు ఇతివృత్తంగా కళారూపాలన్నింటిని రాష్ట్రేతరంగా ప్రదర్శించి ప్రజా చైతన్యం కోసం కృషి చేసిన వారు నాగభూషణం అన్నారు.

ఇప్టా రథసారథుల సంస్మరణ

రక్తకన్నీరు ఇంటిపేరుగా ప్రజలకు స్థిర పరిచితులుగా చిన్నతనంలోనే కమ్యూ నిస్టు పార్టీ పట్ల ఆకర్షితులై ప్రజానాట్య మండలిలో నటనా ప్రస్థానం గావించారన్నారు. మహానటి జి.వరలక్ష్మి, కె.యస్.ప్రకాశరావుల పరిచ యంతో సినీరంగ ప్రవేశం చేశారు. రక్తకన్నీరు నాటకం తయారు చేసి రాష్ట్ర రాష్ట్రేతరంగా వేలాది ప్రదర్శనలు ఇచ్చారన్నారు. సినీ రంగానికి ముందు భయం, పరివర్తన తదితర నాటకాలు ప్రదర్శించారని చెప్పారు. సినీ రంగంలో రాష్ట్ర అవార్డులు అందుకున్నారన్నారు. బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ కేంద్రం నుండి కొడాలి ఆదిశేషయ్య, గుంటూరు నుండి జంగాల సీతారామ్యలు గ్రామీణ ప్రాంతం నుండి కమ్యూనిస్టులుగా చేరి ప్రజానాట్యమండలిలో ప్రముఖ పాత్ర వహించారన్నారు. ప్రజల కోసం ప్రజాచైతన్యం కోసం వాడవాడలా పార్టీ ప్రచారం గావిస్తూ నాటక ప్రదర్శనలు ఇచ్చారని వారికి జోహార్లర్పించారు. కార్యక్రమంలో కళాకారులు, సాహితీ పరులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

We, **Kotapati Chenchu Punnaiah Chowdary** and **Kotapati Naga Lakshmi** parents of **Kotapati Charvi** (12 years minor daughter) (Old Name), R/o. Flat No.G1, Icon Padmavathi Grand, 4th Lane, Ratnagiri Nagar, Guntur - 522006, Guntur District, Andhra Pradesh, have changed our daughter's name to **Kotapati Chaarvi**. Hereafter our daughter's name is known as **Kotapati Chaarvi**.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

పల్నాడులో ఇండో-ఇజ్రాయేల్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం

ఇండో-ఇజ్రాయేల్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన ప్రాంతాన్ని కేంద్రం బృందం సందర్శించిన సమయంలో ప్రాజెక్టు ప్రతినిధులతో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు(ఫైల్)

విశాలాంధ్ర-నరసరావుపేట : వ్యవసాయమే ప్రధాన ఆధారితంగా ఉండే పల్నాడు ప్రాంతంలో రైతులకు మేలు కలిగించేలా కొత్త ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. సాగులో సరికొత్త విధానాలను, సాంకేతికతలు రైతులకు అందించే కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండో-ఇజ్రాయేల్ ప్రాజెక్టు పల్నాడులో నిర్మాణం కానుంది. పల్నాడులోని సత్తెనపల్లి నియోజకవర్గం, నకరికల్లు మండలం, గుండ్లపల్లి గ్రామ సమీ పంలో మొత్తం 25.57 ఎకరాల్లో అత్యాధునిక పరికరాలతో కూడిన ఈ వ్యవసాయ ప్రాజెక్టు ఏర్పాటవ్వ నుంది. ప్రధానంగా మిర్చి, కూరగాయల సాగుకు సంబం ధించిన విధానాలు రైతులకు అందనున్నాయి. పల్నాడులో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ఎంతో కృషి చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పల్నాట ఈ ప్రాజెక్టు ఏర్పాటు ప్రాధాన్య తను వివరించగా గుండ్లపల్లి వద్ద నిర్మాణానికి భూమి కేటాయింపు జరిగింది. కొన్ని నెలల క్రితం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్ర బృందం, ఇజ్రాయేల్ దేశ ప్రతినిధి కూడా ప్రాజెక్టు స్థాపించబోయే భూమిని పరిశీలించి, అనువైన భూమిగా సుముఖత వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంలోని హార్టికల్చర్ విభాగం ఈ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలు కేంద్రానికి పంపగా, దీని ఏర్పాటు కోసం కేంద్రం వద్ద శ్రీకృష్ణదేవరాయలు చేసిన కృషి వలన ప్రాజెక్టుకు నేడు ఆమోదం లభించింది. సాగులో అధిక దిగుబడులు అందించే విధానాలను, సాంకేతికతలపై.. అవగాహన, శిక్షణ కల్పించేందుకు అన్ని సదుపాయాలతో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ల్యాబ్ నిర్మాణం చేస్తారు.. ఈ ల్యాబ్ ద్వారా రైతులకు సాగులోని మెలుకువలను నేర్పుతారు. దీని ద్వారా వారు తమ వ్యవసాయంలో ఆ విధానాలు అమలు చేసి అధిక దిగుబడులు పొందుటకు ఈ ప్రాజెక్టు ద్వారా వీలు కలుగుతుంది.

ప్రాజెక్టు త్వరలో అందుబాటులోకి తెస్తా: ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు

ఈ ఇండో-ఇజ్రాయేల్ ప్రాజెక్టు ద్వారా రైతులకు ఎంతో లబ్ధి జరుగుతుంది. మన రైతులు అధికంగా ఎరువులు వాడి సాగు చేయటం వల్ల.. దిగుబడి ఎక్కువ వచ్చినప్ప టికీ.. సరైన ధర రావటం లేదు. ఈ ప్రాజెక్టుతో ఆ సమస్యకు తీరుతుంది. ఈ ప్రాజెక్టు స్థాపన జరిగి సాగులో మంచి ఫలితాలు వస్తే.. రైతులకు నమ్మకం కల్గి.. వారు ఈ కొత్త విధానాల వైపు మరలుతారు. ఈ ప్రాజెక్టును త్వరగా అందుబాటులోకి వచ్చేలా కృషిచేస్తా.

చంద్రబాబు అరెస్టు అక్రమం

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ఎటువంటి ఆధారాలు లేకుండా అరెస్టు చేయడం దుర్మార్గమని, రాజకీయ కక్షలో భాగంగానే వైసిపి అక్రమ అరెస్టు చేసిందని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు అన్నారు. మేము సైతం బాబు వెంట అనే నినాదంతో పెనుకొండ పట్టణంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం 10వ రోజుకు చేరుకుంది. బాబు వెంట మేము అంటూ నియోజకవర్గంలోని దళితులు దీక్షలో కూర్చున్నారు. దీక్షా శిబిరాన్ని ఎమ్మెస్ రాజు, పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సందర్శించి దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు నాయుడును అక్రమంగా వైసిపి ప్రభుత్వం అరెస్టు చేసిందని ఆ సంస్థ మాజీ ఎండి సుమన్ బోస్ వెల్లడిస్తూ అవినీతి జరగలేదని నిరూపించేందుకు మేము సిద్ధమని చెప్పిన ప్రభుత్వం పెడచెవిన పెట్టిందన్నారు. లక్ష్మీపార్వతి లాంటి శిఖండిని అడ్డుపెట్టుకొని వెన్నుపోటు రాజకీయాలు చేసింది వైసీపీ అని దుయ్యబట్టారు. 43 వేల కోట్లు అవినీతి చేసి 16 నెలలు జైల్లో ఉన్న వ్యక్తికి వత్తాసు పలుకుతూ ఈ మంత్రులు చేస్తున్న విమర్శలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి దళిత వ్యతిరేక పాలన సాగిస్తుందని చంద్రబాబు హయాంలో దళితుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన 27 సంక్షేమ పథకాలు రద్దుచేసి మోసం చేశారని అన్నారు. అక్రమ కేసులకు భయపడేదిలేదని ఎటువంటి యుద్ధానికి అయినా యువత సిద్ధంగా ఉన్నారని తెలిపారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక నియంత పాలన దుర్మార్గంగా సాగుతుందన్నారు. ఎటువంటి అవినీతి మచ్చలేని చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అక్రమంగా అరెస్టు చేయటం దేశవ్యాప్తంగా ఖండిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం చేసిన తప్పును తెలుసుకొని చంద్రబాబు నాయుడుకు బేషరతుగా విడుదల చేసి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరి కోటేశ్వరావు, పల్లమీసాల దాసయ్య, గర్నేపుడి ఈశ్వరయ్య, వీరదాసు చిన్నప్పయ్య, పాలేపోగు బాల గురవయ్య, మీసాల ప్రసాదు, అమృత పుడి కోటయ్య, కటేమపుడి బర్నా పుండ్ల నరసింహారావు, మోషే, జుంజు యోహాను, మరి బాబు, వెంకట కోటి, ఏసుబాబు, మల్లవరపు పున్నారావు, పెద్దారావు బ్రహ్మనాయుడు, కబ్బయ్య అంకారావు అనత రాములు, మాజీ సర్పంచి ఇత్తడి కోటమ్మ మరియమ్మ, పున్నమ్మ, అంద్రియ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : స్వచ్ఛ భారత్ మండల రిసో ర్స్ సమన్వ యకర్త కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వ ర్యంలో మండల కేంద్రంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై ర్యాలీ, మానవహారం నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.వీరభద్రచారి పాల్గొని విద్యార్థిలచే స్వచ్ఛత హి సేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలం దరూ పరిశుభ్రంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరి శుభ్రతను పాటించాలని సూచించారు. వీధులలో చెత్త, నీరు నిల్వలు ఉండ కుండా బ్లీచింగ్, ఎబెట్టు, మద్దాయిలను పిచికారి చేయాలని తెలియజేశారు. ఆయుష్ వైద్యాధికారి ఆర్.శ్రీనివాస్, జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నరసరావుపేట-మాదిపాడు బస్సు పునరుద్ధరించండి

విశాలాంధ్ర-పెదకూరపాడు : నరసరావుపేట నుంచి మాదిపా డుకు గతంలో బస్సు సౌకర్యం ఉందని, తాత్కాలింగా గత రెండు మూడు నెలల బట్టి నిలిపివేశారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునుగోడు శ్రీనివాసరావు తెలిపారు. శు క్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం పెదకూరపాడులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు శ్రీనివాస్ పాల్గొని కలెక్టర్ శివశంకర్‌కు బస్సును పునరుద్ధరించాలని వినతిపత్రం అందజేశారు.

నియోజకవర్గ స్థాయి పోటీలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పల్నా డు జిల్లా స్కూల్ గేమ్స్ ఆధ్వ ర్యంలో శుక్రవారం పెదకూరపాడు నియోజవర్గ స్థాయిలో త్రోబాల్, టెన్నికాయిడ్, యోగ పోటీలను నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి ఈ పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో నియోజకవర్గంలోని పెదకూరపాడు, అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, బెల్లంకొండ మండలాల నుంచి 30 జడ్పీ పాఠశాలల క్రీడాకారులు సుమారు 200 మంది పాల్గొన్నారు. పాఠశాల పీడీ ఎన్.అరుణశ్రీ మాట్లాడుతూ అండర్-14, 17 బాల్, టెన్నికాయిడ్, యోగలలో బాలుర, బాలికల వేర్వేరుగా ఎంపికలు జరిగాయన్నారు. ఎంపికైన టీం జిల్లా స్థాయిలో పాల్గొంటాయన్నారు. అక్కడ ప్రతిభ కనపరిచిన వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగరాజు, మండల కోఆర్డినేటర్సు అనురాధ, సుజాత, శ్రీధర్, సత్యనారాయణ, నాగబాబు, పీసీ చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరకుల వితరణ

విశాలాంధ్ర-వినుకొండ: మసీదు మన్యం 1వ లైన్ లో బేల్దారు మేస్త్రి స్వామి బతుకు దెరువు కోసం ఇంట్లో బూందీ పాకెట్స్ పార్సిల్ చేసి కొట్లకి వేస్తారు. ప్రమాదవశాత్తు ఆ ఇల్లు కాలిపోయింది. సరుకు కూడా బూడిదైంది. స్థానిక నాయకుల ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు శివశక్తి ఫౌండేషన్ తరపున వారి కుటుంబానికి సరుకులు, బియ్యం, వంట సామాగ్రి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు పఠాన్ అయుబ్ ఖాన్, పి.వి.సురేష్ బాబు, గోల్డ్ కరిముల్లా, షరీఫ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

7 ఎకరాల ప్రత్తి పీకివేత

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని లగడపాడు గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ బుడే కౌలు రైతుకు సంబంధించి గురువారం ఆ గ్రామానికి చెందిన మొద్దుకూరి వెంకటయ్య, మైన అప్పారావు పత్తి పీకేయడంతో రైతు పెదకూరపాడు పోలీసులకి ఫిర్యాదు చేయగా శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా కలెక్టర్ తోటి శివశంకరకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కలెక్టర్ శివ శంకర్ స్పందించి పోలీసులను పిలిచి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

జనసేనలోకి తండా కుటుంబాలు

విశాలాంధ్ర-వినుకొండ: బొల్లాపల్లి మండలం నెహ్రూ నగర్ తండాకి చెందిన 25 కుటుం బాలు జనసేన పార్టీలో చేరారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గుంటూరు జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జనసేన పార్టీ ఖచ్చితంగా విజయం సాధించి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కన్నా రజిని హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ సంక్షోభాన్ని పరిష్కరించగల సత్తా ఒక్క పవన్ కళ్యాణ్‌కి మాత్రమే ఉందని.... పార్టీలో చేరిన కార్యకర్తలు నిస్వార్థంగా పార్టీకి పనిచేయాలని, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యర్రంశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-తాడేపల్లి : నేతాజీ సెంటర్‌లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 2000 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు ముఖ్యఅతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఒలేటి రాము, పలగాని నాగబాబు, కాలూరి తిరుపతి రావు, రేఖా బాలాజీ, సూరగాని అనిల్ కుమార్, గండికోట మురళి కృష్ణ, తల్లిబోయిన శ్రీను, విన్నప్రోలు నాగరాజు, షేక్ బాజీ, కర్పూరపు హనుమంతరావు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, నాజరుపేట, పుట్టావారి వీధిలో గత మూడు సంవత్సరాల నుండి వరసిద్ధి వినాయక భక్త బృందం వారు 18 అడుగుల గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 5వ రోజు శుక్రవారం రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిల్పకారుడు కాటూరి వెంకటేశ్వరరావు, కొండమ్మ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరసిద్ధి వినాయక భక్త బృందం కమిటీ సభ్యులు పెద్దిశెట్టి దినేష్‌బాబు, కేతినేని మురళికృష్ణ, వుయ్యూరు శివసాయిరెడ్డి, ఆకుల సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-వినుకొండ: జగనన్న గోరుముద్ద పథకం కార్మికుల వేతనాలు పెంచి విద్యార్థి చార్జీలు తక్షణమే పెంచాలని సెప్టెంబర్ 25న విజయవాడలో జరిగే మహాధర్నాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం వినుకొండలోని మధ్యాహ్న భోజనం కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులలో డ్రాప్స్ తగ్గించాలని పౌష్టిక ఆహార లోపం నివారించాలనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2023 ఏపీలో మధ్యాహ్న భోజనం పథకం ప్రవేశ పెట్టారన్నారు. అందులో స్వయం సహాయక సంఘాలకు చెందిన పేద మహిళలు మన రాష్ట్రంలో దాదాపు 86500 మంది పని చేస్తున్నారు. 20 యేళ్ల నుంచి పనిచేస్తున్న వీరికి అనేక పోరాటాల ఫలితంగా నెలకి రూ.3వేల గౌరవ వేతనం అమలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా ఒక్క రూపాయి వేతనాలు కానీ విద్యార్థి మెస్ చార్జీలు పెంచిన పరిస్థితి లేదు. ప్రభుత్వం ఇచ్చే 3వేలతో కుటుంబ పోషణ ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదు, తక్షణమే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నెలకి కనీస వేతనం రూ.26 వేలు పెంచాలి. ప్రతి విద్యార్థికి రూ.30 మెస్ చార్జీలు పెంచాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని, వంట పాత్రలు, వంట గ్యాస్ ఉచితంగా ఇవ్వాలని, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గుర్తింపు కార్డులు అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ రాంబాబు, రాయబారం వందనం, సోమవారపు దావీదు, పిన్నపైన వెంకటేశ్వర్లు, కొప్పరపు మల్లికార్జున, లక్ష్మీ జ్యోతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల తనిఖీ

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: నగర కమిషనర్ కీర్తి చేకూరి శుక్రవారం స్థానిక నవభారత్ నగర్, విద్యా నగర్, ఇన్నర్ రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేసి, సదరు ప్రాంతాల్లో డంపింగ్ పాయింట్స్‌ల్లో వ్యర్థాలు చెల్లాచెదురుగా ఉండటం, ఉదయం 11 గంటలకు కూడా డంపర్ బిన్ వద్ద వ్యర్థాలు తొలగించక పోవడంపై పారిశుధ్య పర్యవేక్షణ కార్యదర్శులు, ఇన్స్పెక్టర్, సూపర్వైజర్, ఎంహెచ్ఓలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్య పనులు పిన్ పాయింట్ మేరకు జరగక పోవడంపై శనివారం నాటికీ నివేదిక ఇవ్వాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. నివేదిక మేరకు భాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం కమిషనర్ చాంబర్‌లో తూర్పు నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ప్రజా సంఘాల ప్రతినిధులు పారిశుధ్య సమస్యలపై కమిషనర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ నుండి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటామని, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు కూడా మెరుగైన పారిశుధ్యం కోసం తగిన సహకారం, సలహాలు అందిచాలని కోరారు.

ఘనంగా 'జాషువా జయంతి వారోత్సవాలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : జాషువా జయంతి వారోత్సవాలలో భాగంగా స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం అన్నమయ్య కళావేదిక నందు 'జాషువా పద్యానికి పట్టాభిషేకం' కార్యక్రమం శుక్రవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డొక్కా మాణిక్యవర ప్రసాద్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వ విద్యాలయం విశ్రాంత ఆచార్యులు బేతవోలు రామ బ్రహ్మం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అలాగే రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, మనసు ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నం రాయుడు, తానా మాజీ అధ్యక్షులు తోటకూర ప్రసాద్, ప్రముఖ పాత్రికేయులు శ్రీ మాశర్మ విశిష్ట అతిథులుగా హాజరై ప్రసంగించారు.

క్లెయిమ్‌లు క్రమపద్ధతిలో పరిష్కరించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో పరిశ్రమల ప్రోత్సహక రాయితీ క్లెయిమ్‌లను అందించిన క్రమ పద్ధతిలో మొదటి వచ్చినవి మొదట పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ) సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో అజెండాకు సంబంధించి అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సహిక పారిశ్రామిక వేత్తలు సింగల్ డెస్క్ ద్వారా అందించిన దరఖాస్తులను సక్రమంగా నిర్దేశిత సమాయానికి పరిష్కరించేలా సంబంధిత శాఖలను పరిశ్రమల శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించటానికి ప్రభుత్వం అందించే రాయితీ కోసం అందిన దరఖాస్తులను డీఐఈపీసీ కమిటీలో సభ్యులందరూ పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. రాయితీ క్లెయిమ్‌లు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం పరిష్కరించి అర్హత ఉన్న పారిశ్రామిక వేత్తలకు లబ్ధి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువత, మహిళలు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించేందుకు జిల్లాలో డిమాండ్ ఉన్నవస్తువుల తయారీపై, ప్రభుత్వం అందించే రాయితీపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటానికి ప్రత్యేకంగా సదస్సులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిశ్రమల ప్రోత్సాహకాలకు సంబంధించి 23 క్లెయిమ్స్‌కు రూ.1,92,66.039లు మంజూరు చేస్తూ సమావేశంలో కలెక్టర్ ఆమోదించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ విజయరత్నం, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శివకుమార్ రెడ్డి, ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ దీవెన్, అగ్నిమాపక శాఖాధికారి సత్యనారాయణ, అసిస్టెంట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్ ఏ.రఘునాథ బాబు, ఏ.పి.ఎస్.ఎఫ్.టీ బ్రాంచ్ మేనేజర్ కే.అజిత, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ యం.నారాయణ, గ్రౌండ్ వాటర్ డీడీ వందనం, ఎస్సీ,ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రీజనల్ హెడ్ పరిమళ, దళిత్ ఇండస్ట్రీ అసోసియేషన్ ప్రతినిధి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

సొంత వైద్యం ప్రాణసంకటం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ ప్రమేయం లేకుండా సొంతంగా మందులు వాడటం వలన కలిగే దుష్ఫలితాను ప్రజల్లో అవగాహన కల్పించాలని, అది ప్రాణ సంకటం అని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ ఫార్మకొవిజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం గుంటూరు వైద్య కళాశాలలో ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మందుల దుష్ఫలితాలుపై ప్రజలకు వివిధ రూపాల్లో అవగాహన కల్పించాలని కోరారు. రోగులు సొంత వైద్యం చేసుకోవడం వల్ల నష్టం జరుగుతుందని, సొంత వైద్యం వల్ల ఒక్కోసారి కళ్ళు తిరగటం, చెమటలు పట్టడం, జరిగితే వెంటనే ఆపేయాలని సూచించారు. ఏఎంసీ విభాగం పర్యవేక్షణాధికారి డాక్టర్ శంకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ఎస్ శ్రీనివాస ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీతానగరంలో 26 నుంచి 29 వరకు పవిత్రోత్సవాలు

విశాలాంధ్ర-తాడేపల్లి : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ ఉపాలయమైన శ్రీ మద్వీరాంజనేయ సమేత శ్రీ కోదండ రామ స్వామి వార్ల దేవాలయం, సీతానగరంలో బాద్రపద మాసంలో 'బాద్రపద శుద్ధ ద్వాదశి నుంచి బాద్రపద శుద్ధ పౌర్ణమి' వరకు అనగా ఈ నెల 26వ తేది నుంచి 29వ తేది వరకు పవిత్రోత్సవములు నిర్వహిస్తున్నట్లు కార్యనిర్వహణ అధికారి డి.భ్రమరాంబ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. నాలుగు రోజుల పాటు ఆలయానికి విచ్చేయు భక్తులకు శ్రీ స్వామి వార్ల దర్శనము మాత్రమే కల్పించబడుతుందని, ఆలయ అర్చకుల స్వాముల వారి సూచనల మేరకు పూజలు తాత్కాలికముగా నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. భక్తులకు ఆ నాలుగు రోజులు ప్రవేశము నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు.

వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా జీవన్ ప్రదీప్ బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వైద్య కళాశాల ప్రిన్సిపల్‌గా డాక్టర్ జీవన్ ప్రదీప్ ఉద్యోగ భాధ్యతలు శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో డాక్టర్ ఉమాజ్యోతి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ప్రభాకర్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల కేంద్రమైన దుగ్గిరాలలో మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా పరిపాలన అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి హాజరయ్యారు. ముందుగా కార్యాలయానికి వచ్చిన వారికి జిల్లా అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలను అందించారు. అనంతరం లబ్దిదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. తదుపరి స్వచ్ఛతా హి సేవలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు శాలువాలతో సన్మానించి, కిట్లు, కానుకలను అందజేశారు. ముఖ్యంగా రోడ్లు, కాలువలు, పాఠశాలలకు మెరకలు, ఇండ్లు, రేషన్ వంటి అర్జీలను లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు వచ్చిన అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలిశర్మ, మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి శైలజ, జిల్లా పంచాయతీరాజ్ అధికారి ఆర్.కేశవరెడ్డి, డ్వామా పీడీ వై.యుగంధర్ కుమార్, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, ఈఈ భాస్కరరావు, డీఎల్డీఓ కే.పద్మావతి, ఎంపీపీ దానబోయిన సంతోష రూపా వాణి, జడ్పీటీసీ సభ్యురాలు మేకతోటి అరుణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ బాజీ, ఎంపీడీవో కుసుమ శ్రీదేవి, తహశీల్దార్ కె.మల్లేశ్వరి, జిల్లా ఆరోగ్య అధికారి ఎస్.శ్రావణ్ బాబు, డిప్యూటీ డీఈఓ నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ టి.ప్రేమకుమారి, ఎంఈఓ కాజా లక్ష్మీనారాయణ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, వైసీపీ ఉపాధ్యక్షులు రజనీకాంత్, దాసరి వీరయ్య, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం

విశాలాంధ్ర-పెద కూరపాడు: నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరి ష్కార వేదిక స్పందన కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం శుక్రవారం పెదకూరపాడు జడ్పీ హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ పాల్గొని ప్రజా సమస్యలపై, వారు ఇచ్చే ఫిర్యాదులను బట్టి సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచన చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈనాటి ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాలు తాసిల్దార్‌లో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర-రెంటచింతల: ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావే శాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలో ఎంఎస్ పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో ఎంఎస్పీ పలనాడు జిల్లా నాయ కులు గడిపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మాదిగ, మాదిగ ఉపకులాలు 29 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నాయన్నారు. తాము అధికారంలోకి వస్తే 100 రోజు ల్లోనే వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ అధి కారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు దాటిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో బీజేపీ మాట తప్పిందని, మాదిగలు, ఉప కులాలను మోసం చేసిన బీజేపీకి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. జొన్నలగడ్డ ఎర్ర వెంకయ్య మాదిగ, యేసయ్య, ఏసోబు, యాకోబు, మరియదాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళాలు

విశాలాంధ్ర-విను కొండ: స్థానిక పట్టణ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండపైన శ్రీ గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి గుడి పునర్నిర్మాణానికి పట్టణ ప్రముఖులు జయవరపు, రామచంద్రావు, కుమారులు జరుగుతున్న పనులను పరిశీలించి స్వయంగా వచ్చి పట్టణ అభివృద్ధి సేవా సంఘం వారికి రూ.2 లక్షల 2 వేల 216 శుక్రవారం అందజేశారు. హనుమాన్ నగర్ వాసి కనపర్తి వెంకట్రావు కూడా రూ.2 లక్షల 2 వేల 216 రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెండ్యాల పుల్లారావు, పులిపాటి రామారావు, సెక్రటరీ జాజుల మాల్యాద్రి, రెడ్డి నగేష్ బాబు, చందోలు మల్లికార్జునరావు , కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు, మూలకా రామ తులసి రెడ్డి, గంధం బాలిరెడ్డి, గజవల్లి పవన్, దండు చెన్నయ్య, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-మంగళగిరి: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మంగళగిరి పట్టణంలోని వైష్ణవి కళ్యాణ మండపం పక్కన టీడీపీ నాయకులు చేపట్టిన సామూహిక రిలే నిరాహారదీక్షలు 9వ రోజు కొనసాగుతున్నాయి. "బాబుతో -నేను" పేరుతో నియోజవర్గ వాణిజ్య, టీఎన్‌టీయూసీ అనుబంధ విభాగాల ఆధ్వర్యంలో శుక్రవారం దీక్షలు చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్ధయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు దీక్షలను ప్రారంభించారు. సాయంత్రం రాష్ట్ర మాజీ మహిళ కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యాలరావులు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని వైసీపీ ప్రభుత్వం సజీవ సమాధి చేసిందని విమర్శించారు. నియోజకవర్గ వాణిజ్యపు విభాగపు అధ్యక్షులు మాజేటి సూర్య వేణుగోపాలకృష్ణ శేష్టి, టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు కేటీవీ ప్రసాద్, వాకా మాధవరావు గౌడ్, గోసాల రాఘవ, రాయపాటి విజయ్ కుమార్, తదితర నాయకులు నిరాహార దీక్షలో కూర్చున్నారు.

ఘనంగా ముగిసిన ఓరియంటేషన్ ప్రోగ్రాం

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో నూతనంగా పాల్ ల్యాబ్స్ మంజూరు చేయబడిన 60 పాఠశా లల ప్రధానోపాధ్యాయు లు, గణిత ఉపాధ్యాయు లకు ఈ నెల 21, 22 తేదీలలో గుంటూరు ఏసీ కళాశాలలోని జేడీ శీలం కాన్ఫరెన్స్ హాలులో జరుగుతున్న ఓరియంటేషన్ ప్రోగ్రాం శుక్రవారం ముగిసింది. ఈ ప్రోగ్రాంలో కాన్విజీనియస్ సంస్థ తరుపున ట్రైనర్స్ రష్మీ, ఉజ్వల్, శ్రీ హర్ష పాల్ ల్యాబ్స్ నిర్వహణ, ట్యాబ్ ఉపయోగించే విధానంపై ట్రైనింగ్ ఇచ్చారు. ఇందులో 60 మంది ప్రధానోపాధ్యాయులతో పాటు 120 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు. పాల్ ల్యాబ్స్ రాష్ట్ర నోడల్ అధికారి విజయ భాస్కర్ మోటివేషన్, ఇన్స్పైరింగ్ స్పీచ్ ఈ ప్రోగ్రాంకు హైలెట్‌గా నిలిచింది. స్టేట్ కోఆర్డినేటర్ కేవీ సత్యనారాయణ పాల్ ప్రోగ్రాం ప్రాధాన్యతను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతలను మానిటరింగ్ సిస్టమ్‌ను వివరించారు. రాష్ట్ర ఐటీ సెల్ సూపరింటెండెంట్ సుధాకర్ పాల్ ల్యాబ్ మెయింటెనెన్స్, ప్రాధాన్యతను వివరించారు. ప్రధానోపా ధ్యాయులకు, ఉపాధ్యాయులకు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ చాలా ఎఫెక్టివ్‌గా జరిగిందని సెంటర్ స్క్వేర్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ అనిరుద్, ప్రోగ్రాం మేనేజర్ రూపేష్ తెలియజేశారు. రాష్ట్ర బైజూస్ మానిటరింగ్ అధికారి సీహెచ్‌వీ ఎస్ రమేష్, విద్యా సమీక్ష కేంద్ర అధికారి వెంకట్రా వు పర్యవేక్షణలో జరిగిన ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం చక్కగా జరిగిందని, పూర్తిస్థాయిలో చక్కటి వాతావరణంలో సౌకర్యవంతంగా పూర్తయిందని పలువురు ప్రధానోపాధ్యాయులు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న వామపక్షాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నా కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మంగళగిరి పట్టణంలోని రత్నాల చెరువులో సీపీఎం నియోజకవర్గ శాఖ కార్యదర్శిల విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా నిర్బంధం ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యుత్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేయాలన్న కోర్టు పర్మిషన్లు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచుతున్నారని విమర్శించారు.

కమ్యూనిస్టుల కంచుకోట ‘బాపట్ల’

విశాలాంధ్ర - బాపట్ల : వ్యవసాయ కార్మికులు, రైతులు, కూలీలు,పేదల అభ్యున్నతే ప్రధాన అజెండాగా ప్రతి పేదవాడికి స్వంత భూమి ఉండాలనే లక్ష్యంతో దున్నేవాడిదే భూమి అనే నినాదంతో సామాజిక న్యాయం, ఉపాధి సాధనే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభల నిర్వహణకు బాపట్ల ప్రాంతం వేదికైంది. ప్రజా పోరాటాలే ధ్యేయంగా పోరాట స్ఫూర్తిని నింపి హక్కుల సాధనే లక్ష్యంగా సమయాత్తమైంది. దీనికి సంబంధించి సంఘ రాష్ట్ర,జిల్లా నాయకత్వం తీవ్ర కసరత్తు చేస్తుంది. బాపట్ల పు:రవీధులు ఎర్ర జెండాలతో రెపరెపలాడుతూ ఉద్యమ స్ఫూర్తిని నింపుతున్నాయి.

చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా అన్న వేములపల్లి శ్రీకృష్ణ కీర్తిని, ఎందరో పోరాటయోధుల స్ఫూర్తిని గుండె నిండా నింపుకున్న ఒకప్పటి కమ్యూనిస్టుల కంచుకోట బాపట్ల ప్రాంతం. పోరాటాల పురిటి గడ్డగా చారిత్రాత్మక నేపథ్యం కలిగి ఎన్నో ప్రజా పోరాటాల వేదికగా నిలిచింది. నేటి ఆధునిక కాలంలో వ్యవసాయ కూలీలు, వ్యవసాయ కార్మికులు హక్కులను కాలరాసేలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలను తిప్పికొట్టేలా నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లా కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 22వ రాష్ట్ర మహాసభలకు శ్రీకారం చుట్టింది. కొన్ని దశాబ్దాల తరువాత అరుణ పతాకాల రెపరెపలతో బాప ట్లలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలకు ప్రాంతం ముస్తాబవుతుంది. బాపట్ల జిల్లా ఆవిర్భవించిన తరువాత తొలి సారిగా రాష్ట్ర మహాసభలు జిల్లాలో నిర్వహిస్తున్నారు. ఈ నెల 25 నుండి 27 వరకు జరిగే ఈ మహాసభలకు వేలాది మంది వ్యవసాయ కార్మికులను సమీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

కమ్యూనిస్టుల కంచుకోటగా పేరొందిన బాపట్ల గురించి పరిశీలిస్తే.. బాపట్ల ప్రాంతంలో నల్లమడ రైతు సంఘా న్ని స్థాపించిన కొల్లా వెంకయ్య లాంటి కమ్యూనిస్టు భీష్ములు పీడిత తాడిత ప్రజల పక్షాన ముందుండి ఉద్య మాలు చేశారు. లెనిన్ గ్రాడ్‌గా పిలిచే నరసాయపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌లోనే మొట్టమొదటిసారిగా ప్రజా కోర్టు నిర్వహించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ సారధ్యంలో జిల్లాలోని రేపల్లె ప్రాంతానికి చెందిన మోటూరు హనుమంతరావు కొరటాల సత్యనారాయణ, మాకినేని బసవ పున్నయ్యలు ప్రజా ప్రతినిధులుగా వ్యవహరిస్తూనే అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బాపట్ల తొలి శాసనసభ్యుడు వేములపల్లి శ్రీకృష్ణ, చంద్ర రాజేశ్వరరావు, దాసరి నాగభూషణరావు వంటి కమ్యూనిస్టు అగ్రనేతలు బాపట్ల జిల్లాలో ఎన్నో ఎర్రజెండా ఉద్యమాలకు ఊపిరి పోశారు. కమ్యూనిస్టుల మద్దతుతో 1962 లో కంకటపాలెంకు చెందిన కొమ్మి నేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు శాసనసభ్యుడుగా విజయం సాధించారు. పాత బాపట్ల తాలూకాలో చివుకుల శేషశాస్త్రితో పాటు సుమారు 20 మంది ప్రజా పోరాటాల్లో అమరులయ్యారు. వారి పేరు మీద పాల పర్రు గ్రామంలో పాత బాపట్ల తాలూకా అమరవీరుల స్మారక స్థూపాన్ని ఏర్పాటు చేశారు. దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యకు కర్లపాలెంలోని నందాయపాలెంలో బొడ్డు నాగిరెడ్డి స్వగృహంలో ఒకప్పుడు ఆశ్రయం కల్పించారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన, మహిళా ఉద్యమాలు ఎన్నో ఈ ప్రాంతంలో జరిగాయి. వ్యవసాయ కార్మికుల సమస్యలపై నాటి నుండి నేటి వరకు ఉద్యమాలు జరుగుతూనే ఉన్నాయి. ఒక మహత్తరమైన ఆశయ సాధనలో ఈ ప్రాంతంలో ఆవిష్కృతమైన అనేక ఉద్యమాలు చరిత్రలో నిలిచిపోయాయి. అత్యధిక శాతం వ్యవసాయ కూలీలు ఉన్న ఈ ప్రాంతంలో ఇక్కడ నడిచిన పోరాటాలు చాలా ప్రాంతా ల్లో ప్రభావితం చేశాయి. పూల సాగే జీవనాధారంగా కొన్ని దశాబ్దాలుగా ఇక్కడి వ్యవసాయ కార్మికుల జీవన స్థితిగతుల్లో ఏమాత్రం మార్పు లేదు. 70 శాతం కౌలు రైతులున్న వేమూరు ప్రాంతంలో అనాదిగా ఆటుపోట్లతో జీవనం కొనసాగిస్తూనే ఉన్నారు. అక్కడి రైతుల కోసం ప్రభుత్వం ఒక సమర్థవంతమైన ప్రణాళిక రూపొందించ లేకపోయింది.

- పోరాటాలే స్ఫూర్తిగా ఉద్యమాల ఊపిరిలో నినదించిన నేల
- పేద పీడిత ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా నిరంతర పయనం
- నాటి కమ్యూనిస్టుల కాలాన్ని గుర్తు వచ్చేలా సిద్ధమవుతున్న బీకేఎంయూ
- 25 నుంచి 27 వరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలు

నల్లమడ పేరు చెప్తే రైతులకు గుండె దడ పుడుతుంది.ప్రకృతి కన్నెర్ర చేసిన ప్రతిసారి కొన్ని లక్షల ఎకరాలు నీటి పాలవుతున్నాయి. అతి వృష్టి, అనావృష్టి ఈ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తు న్నాయి. సకాలంలో కాలువలకు సాగునీరందని దౌర్భా గ్యం ఈ జిల్లా రైతాంగాన్ని ప్రతి ఏటా వెంటాడుతూనే ఉంది. పేదలు, రైతులు,కూలీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమ స్ఫూర్తితో వెన్నుదన్నుగా నిలిచేందుకు సన్నద్ధ మైంది. 22వ మహాసభలు విజయవంతానికి అన్నీ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు,వ్యాపారులు, ఉద్యోగులు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

మహిళలను రక్షించిన పోలీసులు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పోలీస్ సిబ్బంది అప్రమత్తత వలన నలుగురు మహిళల ప్రాణాలు నిలిచాయి.మండలంలోని వాడరేవు సముద్ర తీరంలో నలుగురు మహిళలు సముద్రంలో మునిగిపోతుండగా విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి వారిని కాపాడారు. చిలకలూరిపేట నుండి చీరాల వాడరేవుకు వినాయకుని నిమజ్జనం కోసం వచ్చిన భక్తులలో నలుగురు మహిళలు సముద్రంలో స్నానం చేస్తూ అలల తాకిడికి మునిగిపోతూ కేకలు వేయటం గమనించిన హెడ్ కానిస్టేబుల్ ఎస్.ప్రసాద్, కానిస్టేబుళ్లు ఎస్.చిరంజీవి,ఏ.నరేష్, హెూంగార్డ్ వి.పోతురాజులు వెంటనే స్పందించి సముద్రంలోకి వెళ్లి మునిగిపోతున్న నలుగురు మహిళలను రక్షించి ఒడ్డుకు చేర్చి వారి బంధువులకు అప్పగించారు. పోలీసులు మహిళల ప్రాణాలను కాపాడిన తీరుపై యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు. యాత్రికుల రక్షణ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌కు,పోలీస్ అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

అంతిమంగా న్యాయమే గెలుస్తుంది

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రభుత్వం కుతంత్రాలతో టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును స్కిల్ డెవెలప్మెంట్ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని వైకాపా ప్రభుత్వం అరెస్టు చేయడం, రిమాండుకు పంపడం అక్రమమని, అంతిమంగా న్యాయమే గెలుస్తుందని తమ అధినేత చంద్రబాబు కడిగిన ముత్యం వలె బయటకు వస్తారని నియోజకవర్గ తెదేపా ఇంఛార్జి ఎం.ఎం కొండయ్య అన్నారు. బైపాస్ రోడ్డులోని నూతన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు, మహిళా నాయకులు 10వ రోజు దీక్షలో పాల్గొన్నారు.గజవల్లి శ్రీనివాసరావు, తిరుపతి నాయుడు, శ్రీనివాస తేజ,నాగేశ్వరి, అహ్మద్, ఆయూబ్,హరికృష్ణ ,నాయకులు, కార్యకర్తలు తదితరులు నల్ల కండువాలు ధరించి దీక్షలో పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు ప్రభుత్వ కుట్రే

విశాలాంధ్ర - వేమూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును అరెస్టు ముమ్మాటికి ప్రభుత్వ కుట్రే అని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు విమర్శించారు.చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసిస్తూ చేస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా,శుక్రవారం వేమూరు పార్టీ కార్యాలయంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబుని అక్రమంగా నిర్బంధించినది కాక,ఆయన బెయిల్‌పై బయటకు వస్తాడు అన్న ఉద్దేశంతో ఇన్నర్ రింగ్‌రోడ్ ఫైబర్ నెట్, వంటి రెండు కేసులు నమోదు చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులని ప్రజలు గ్రహిస్తున్నారని రానున్న రోజుల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికకా తప్పదని హెచ్చరించారు.పార్టీ శ్రేణులు ఇదే స్ఫూర్తితో తిరిగి మన ప్రభుత్వం ఏర్పడే వరకు ఐక్యతతో పోరాడాలని గుర్తుచేశారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,దండే సుబ్బారావు,గొట్టిపాటి భాను గంగాధర్,డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్, దాది లక్ష్మణరావు,సింగంశెట్టి రాఘవరావు, బండారు సూర్యనారాయణ, షేక్ హనీఫ్, కోగంటి శ్రీనివాసరావు, ఎలవర్తి సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత చంద్రబాబు

విశాలాంధ్ర-అద్దంకి ; సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శనేత చంద్రబాబు అని నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ నేతలు అన్నారు.చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎస్సీ సెల్ నేతలు శుక్రవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ తెదేపా హయాంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తొలి మహిళా స్పీకర్‌గా ఒక దళిత మహిళా నేతను గౌరవించిన పార్టీ తెలుగుదేశమేనన్నారు.ఎస్సీ యువత స్వయం ఉపాధి కోసం నాడు చంద్రబాబు ఇన్నోవాలు,జేసిబిలు,ఇతర వాహనాలు అందించి దళితతేజం నలుదిశలా విస్తరించారన్నారు.చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు స్కిల్ డెవలప్‌మెంట్ కి ఆంధ్రప్రదేశ్ ఒక కేంద్రం కావాలని అభిలషించారన్నారు.ఏపిలో శిక్షణ తీసుకొని ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల నిపుణులు అందించేందుకు శిక్షణ ఇచ్చి బ్రాండ్ అంబాసిడర్ ఏపి కావాలని ఆయన కోరుకున్నారన్నారు. దళితులంతా వారి హక్కులు వారు సంరక్షించుకోవాలంటే రాష్ట్రంలో సైకో జగన్ పోవాలి సైకిల్ పాలన రావాలని నేతలు పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఎస్సీ సెల్ నేతలు స్టాలిన్,వలపర్ల సుబ్బారావు,అన్నంగి మనోహరమ్మ,సామ్యేలు,బి,నాగరాజు,అంకం నాగరాజు పాల్గొన్నారు.

బ్యాంకుల వార్షిక రుణ ప్రణాళికలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గుంటూరు డివిజన్‌కు ఆయా బ్యాంక్‌లకు సంబంధించి బ్రాంచ్ మేనేజర్లు వార్షిక రుణ ప్రణాళిక అంశాలపై నిర్దేశిత లక్ష్యాలు, పురోగతిపై అవగాహన అవసరమని గుంటూరు లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ కమ్యూనిటీ హాల్లో ఫిరంగిపురం, మేడికొండూరు, గుంటూరు రూరల్‌కు సంబంధించి జాయింట్ మండల్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ మీటింగ్ శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎల్‌డియం మహిపాల్ రెడ్డి ఆయా బ్యాంక్‌లకు సంబంధించిన బ్రాంచ్ మేనేజర్‌లతో లావాదేవీలపై చర్చించి వార్షిక రుణ ప్రణాళిక అంశాలపై, నిర్దేశిత లక్ష్యాలపై, సాధించిన పురోగతిపై చర్చించారు. నాబార్డు ఎజియం. గుంటూరు నుంచి విచ్చేసిన శరత్‌బాబు మాట్లాడుతూ నాబార్డుకు సంబంధించిన వివిధ సబ్సిడీ పథకాలపై వివరించారు. బ్రాంచ్ మేనేజర్లు, డిఆర్‌డిఎ వెలుగు ఎపియంలు, పాల్గొన్నారు.

ఈకేవైసీతోనే రైతు భరోసాకు అర్హులు

విశాలాంధ్ర-పర్చూరు: పంటల ఈకేవైసీతోనే రైతు భరోసా పథకానికి రైతులు అర్హత సాధిస్తారని సహాయ వ్యవసాయ సంచాలకులు నాగభైరు మోహనరావు తెలి పారు. వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలోని వ్యవసాయ కార్యాలయంలో శుక్రవారం పర్చూరు సబ్ డివిజన్‌లోని పర్చూరు, కారంచేడు, ఇంకొల్లు, యద్దనపూడి మండలాలలోని ఆర్బీకే సిబ్బంది, వీఏఏలు, వీహెచ్ఏలు, ఎంపిఈఓలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడీఏ మోహన రావు మాట్లాడుతూ పంటల నమోదు వంద శాతం ఈనెలాఖరుకు పూర్తి చేయాలని, దానిపై రైతులకు అవగాహన కలిగించాలని తెలి పారు. పర్చూరు మండలంలో 402 మంది, ఇంకొల్లు మండలంలో 239 మంది, కారంచేడు మండలంలో 284 మంది, యద్దనపూడి మండలంలో 266 మంది ఉన్నారని, ఆర్బీకేలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, కౌలు రైతులకు రుణాలు మంజూరు కృషి చేస్తున్నామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు రామ్మోహ నరెడ్డి, ఆదినారాయణ, వేణుగోపాల్, హబ్ ఏఓ సమరనాథ్ ఉన్నారు.

పౌష్టికాహారంతో రక్త హీనత నివారణ

విశాలాంధ్ర-పర్చూరు: కిషోర్ బాలికలకు పౌష్టికారహారం ఇవ్వటం వలన రక్త హీనత నివారణ అవుతుందని సిడీపీఓ సుభద్ర తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో పౌష్టికాహార మహెూత్సవాలలో భాగంగా ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ప్రధాన వీధులలో ర్యాలీ నిర్వహించారు. స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

అంజిరెడ్డికి ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-అద్దంకి ; జె,పంగులూరు మండల నేత కొండమూరు గ్రామవాసి భీమనాదం అంజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ గుంటూరు ఉదయ్ హాస్పటల్ నందు చికిత్సపొందుతుండటంతో ఆయనను శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

వైభవంగా శాంతి గణపతి నిమజ్జనం

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల రథం బజార్ సెంటర్లో నాయి బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో స్వామి లడ్డూ వేలం రూ.15 వేలకు మంచి కంపాటి సాయి దక్కించుకున్నారు.శాంతి గణపతి నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గోగులపాటి అప్పారావు,అధ్యక్షులు, పులివర్తి శ్రీనివాసరావుకార్యదర్శి, చీమకుర్తి చైతన్య, బసవయ్య, నాగయ్య, సురేష్, హరీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గాదె మధుకు విజయ్ సంఘీభావం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వైస్సార్సీపీ బాపట్ల నియోజకవర్గం నాయకులు గాదె మధుసూదన్ రెడ్డికి పిట్టలవానిపాలెం జడ్పీటీసీ గోవతోటి సురేఖ భర్త గోవతోటి విజయ్ సంఘీభావం తెలిపారు. పిట్టలవానిపాలెం మండలం అలకాపురం పంచాయతీ యూత్ వైసీపీ నాయకుడు గాదె మధుసూదన్ రెడ్డి మధుసూదన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విజయ్ ఆధ్వర్యంలో కలిశారు. మధుకు సంఘీభావం తెలిపి మీతోనే మా ప్రయాణం అని నినదించారు. ఈకార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ ముప్పిరి రాజశేఖర్, మండే జాన్ మిత్ర బృందం,రాజేష్, నాయకులు అల్లం గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం: కలెక్టర్

విశాలాంధ్ర-కొల్లూరు: ప్రజల సమస్యలు పరిష్కరిచడానికి జిల్లా స్థాయి అధికా రులు సిబ్బందిని సమన్వయం చేసుకుం టూ తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని బాపట్ల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. శుక్రవారం కొల్లూరులోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ హెూమ్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పలు సమస్యలపై ప్రజల వద్ద నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి పరి ష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఆయన స్పందన కార్యక్రమం ద్వారా గతంలో కొల్లూరు మండలం నుంచి 210 అర్జీలు అందగా, 28 అర్జీలకు పరిష్కారం చూపకపోవడంపై శాఖల వారీగా అధికారు లను ప్రశ్నించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పరిష్కరించే విషయంలో నిర్లిప్తితను విడనాడి సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది పని తీరుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ మార్గనిర్దేశం చేయాలని సూచించారు. సిబ్బంది తగిన రీతిలో పనిచేయని పక్షంలో అటువంటి వారిపై తక్షణం చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. నవరత్నాలు పథకాలలోని లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు మంజూరులో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులదేనని, అధార్ కార్డులు, బ్యాంక్ ఖాతాల పొరపాట్లు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ రూపంలో పరిష్కరించాలని అధికారులకు పలుమార్లు ఆదేశాలు జారీ చేసినా పరిష్కరించకపోవడంపై వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. స్పందనలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోపు పరిష్కరించడంతోపాటు, తిరిగి పునరావృతం అవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య డ్రైవ్ నిర్వహించడంతోపాటు, రక్షిత మంచినీటి పథకాలను శుభ్రం చేసి పరిశుద్ధ జలాలనే ప్రజలకు సరఫరా చేయాలని ఆదేశించారు. కొల్లూరు మండలంలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాల పనితీరు విషయంలో జిల్లాలో అట్టడుగు స్థానంలో కొల్లూరు ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గృహ నిర్మాణాల విషయంపై హౌసింగ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించిన ఆయన 19 లే అవుట్‌లలో 2829 గృహాలు మంజూరు చేస్తే గృహ నిర్మాణాలు చేపట్టడంలో జాప్యంపై ప్రశ్నించిన ఆయన పనితీరు మెరుగు పరుచుకోని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, నీటిపారుదలశాఖ, విద్య, ఆరోగ్య శాఖలకు సంబంధించిన సమస్యలపై మొత్తం ప్రజల నుంచి 54 అర్జీలు అందాయని వాటిని తక్షణం పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సీహెచ్. శ్రీధర్, రేపల్లె ఆర్డీఓ జె. పార్థసారథి, మండల ప్రత్యేకాధికారి బివి. రమణ, ఇన్‌చార్జి తహశీల్దార్ బి. వెంకటేశ్వర్లు, పలు ప్రభుత్వ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వినాయకుడికి వేగేశన ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మండలంలోని నందిరాజుతోట గ్రామంలో, బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద ఆటో యూనియన్, తులసి నగర్‌లో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్ర వర్మ ,పార్టీ నాయకులతో కలసి వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమములో పాల్గొన్నారు. సకల దోషాలు పోవాలని అందరికి మంచి జరగాలని పూజలు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ గణపతి హోమం

విశాలాంధ్ర - బాపట్ల : స్థానిక ఎస్.ఎన్.పి. అగ్రహారం 15వ వార్డు బాల గణేష్ యూత్ ఆధ్వర్యంలో గత తొమ్మిది ఏళ్ల నుండి గణేష్ ఉత్సవాలు జరుపుతున్నామని కొక్కిరాల సతీష్ తెలిపారు.శుక్రవారం లక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్, తిమ్మన వెంకటేష్, వేజెండ్ల శ్రీనివాసరావు, పూజారి, భక్తులు పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాద అందించారు.

కేవీలో భూసార పరీక్షలు

విశాలాంధ్ర, తెనాలి : కేంద్రప్రభుత్వం భూసార పరీక్ష కేంద్రాన్ని తెనాలి కేంద్రీయ విద్యాలయాల్లో ఏర్పాటు చేసింది. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెనాలి స్కూల్‌ను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం. ఉభయ రాష్ట్రాలలో తెనాలి స్కూల్‌ను ఎంపిక చేయడంతో వ్యవసాయశాఖ సహకారంతో విద్యార్థులు పొలంబాట పట్టారు. భూసార పరీక్షలు చేయడంతో పాటు రైతులు పంటలు పండించే విధానంలో మెలకువలు నేర్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. తెనాలి ఫైలెట్ ప్రాజెక్ట్ కన్వీనర్ డాక్టర్ కె.వి.రాజేంద్రప్రసాద్, ఆర్.రామిరెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులు తెనాలి మండలం, గుడివాడ, నందివెలుగు గ్రామాలలో మట్టి నమూనాలు సేకరించారు. మెట్టసాగుకు అనువైన భూముల పరీక్షలు నిర్వహిచి ఏకాలంలో ఏ పంటలు సాగుచేయాలనే అంశంపై అవగాహన కల్పించనున్నారు.

డీఎస్సీ 98 ఉద్యోగాల ఎంపికలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించలేదు

విశాలాంధ్ర - చీరాల : దశాబ్దాల కాలంగా ఉద్యోగాలకు క్వాలిపై అయ్యి నిరుద్యోగులుగా ఉన్న 1998 డీఎస్సీ అభ్యర్థుల పోరాట ఫలితంగా సీఎం జగన్మోహన్ రెడ్డి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమే కానీ,ఈ ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకపోవడంతో ఎస్సీ,ఎస్టీ, బీసీ,వికలాంగ అభ్యర్థులకు ఉద్యోగాలు రాక తీవ్ర అన్యాయం జరిగిందని 98 డి.ఎస్సి క్వాలిపై అభ్యర్థులు అన్నారు.చీరాల పట్టణం పాపరాజు తోట భావనమ్మ కళ్యాణ మండపంలో జగనన్నకు విన్నపం అనే అంశంపై డీఎస్సీ 98 అభ్యర్థులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అభ్యర్థులు మాట్లాడుతూ 98 డీ.ఎస్సీ క్వాలిపై అభ్యర్థులకు తొలుత సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరిగిన 6800 మందికి ఉద్యోగాలు ఇస్తామంటూ హామీ ఇచ్చిన వైసిపి ప్రభుత్వం కేవలం 4072 ఉద్యోగాలు ఇవ్వడంతో అర్హత ఉండి కూడా మిగిలిన 2300 మంది రోడ్డున పడ్డారన్నారు.ఒక్క ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనే 726 మందికి ఉద్యోగాలు రావాల్సిఉండగా 506 వచ్చాయని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి డీఎస్సీ 98లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రత్నబాబు,సత్యం,రవి,మనోజ్,కటారి అంజయ్య,వీరాస్వామి, సాయి గీత,సుహాసిని,లక్ష్మీ జానకి,కరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో బిల్లులు చెల్లించండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : కరెంట్ బిల్లు వచ్చిన 15 రోజుల్లోగా బిల్లులు చెల్లించి విద్యుత్‌శాఖ అభివృద్ధికి వినియోగదారులు సహకరించాలని పట్టణ ఏఈ పెరుగు శ్రీనివాసరావు అన్నారు.పట్టణంలో ప్రతి శుక్రవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని వినియోగదారులు ఏసీలు సంబంధిత ఎలక్ట్రానిక్ వస్తువులు వాడుతున్నట్లయితే ముందుగానే అధికలోడు డిపాజిట్లు చెల్లించాల్సి ఉందని శ్రీనివాసరావు తెలిపారు. బిల్లు ఇచ్చేటప్పుడు అధికలోడు వాడుతున్నట్లు తెలుస్తుందని దాన్ని బట్టి డిపాజిట్లు రాయవలసి వస్తుందని పేర్కొన్నారు. 15 రోజుల్లోగా విద్యుత్ బిల్లులు చెల్లించని వారికి సర్‌ఛార్జ్ పడుతుందని 30 రోజులు దాటితే సర్వీస్ కట్ చేయడం జరుగుతుందన్నారు. 31వేల సర్వీసులు ఉంటే ఇంకా 2000 మంది డి- లిస్ట్‌లో ఉంటున్నారని ప్రతినెల సకాలంలో బిల్లులు చెల్లించినట్లయితే డిలిస్ట్ తగ్గుతుందన్నారు.

ఆటల్లో సత్తా చాటుతున్న ఈపురుపాలెం విద్యార్థినిలు

విశాలాంధ్ర - చీరాల : ఈపురుపాలెం బాలికొన్నత పాఠశాల విద్యార్థినిలు చదువులోనే కాదు ఆటల్లో సైతం సత్తా చాటుతారని ఈపురుపాలెం జెడ్పీ హైస్కూల్ ప్రదనోపాధ్యాయురాలు కె.హనోర అన్నారు. చీరాల ఎస్.ఆర్.పి.ఎం పాఠశాల ఆవరణలో జరుగుతున్న నియోజకవర్గ పరిధి ఆటల పోటీలలో ఈపురుపాలెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థినిలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రదానోపాధ్యాయురాలు హనోర మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జరిగిన ఆటల పోటీల నుంచి జిల్లా స్థాయి పోటీలకు జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల విద్యార్థినిలు ఎంపికవ్వడం ఆనందంగా ఉందన్నారు. బాలికొన్నత పాఠశాల నుంచి అండర్ 17 కబడ్డీ పోటీలకు జి.ప్రసన్న, కె.దుర్గ భవాని, దివ్య, ఇందు, బి.అశ్విని,లోకేశ్వరిలు ఎంపికయ్యారని,అండర్ 14 కబడ్డీ పోటీలలో కె.మానస, జి.నివేదిత, అశ్విని, కుసుమలు ఎంపికయ్యారన్నారు. అండర్ 17 టెన్నికాయిట్‌లో కె. దివ్య,ఇందు,అండర్ 14 యోగాలో జి.స్నేహశ్రీ, అండర్ 14లో, 400మీటర్ల రన్నింగ్‌లో విజయం సాధించారన్నారు. అండర్ 14 వాలీబాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థినిలు, అండర్ 17 వాలీబాల్ పోటీలలో నలుగురు విద్యార్థినిలు ఎంపికయ్యారని, అండర్ 17 హైజంప్‌లో లోకేశ్వరి మొదటి స్థానం సాధించిందన్నారు. చదువులోనే కాకుండా చీరాల పరిధి ఆటల పోటీలలో సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థినిలను,వారిని ప్రోత్సహించిన వ్యాయామ ఉపద్యాయురాలైన రోజ్ హెల్మాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు.సహచర ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.